yaddanapudi sulochanarani

# యద్దనపూడి సులోచనారాణి

# తల్లిమనసు

"బుజ్జిగాడేడి! నా బంగారు తండేడి! నా గారాల కుయ్యేడి! నా యింటి వెలుగేడి!" కొడుక్కి నీళ్లుపోసి తీసుకువచ్చి, తుడుస్తూ వరాలు ముద్దాడుతోంది.

"ఇయాల నీ కొడుకు సోకు అవుతుందా! వానుపోవాలి! బేగిరా. అన్నంపెట్టు" సత్యం రిక్షా తుడుస్తూ అన్నాడు.

కానీ వరాలు మొగుడిమాట లక్ష్యపెట్టే స్థితిలోలేదు. తుడవటం పూర్తిచేసి, గూటి దగ్గరకెళ్ళి, అందులోనుంచి పవుడర్ డబ్బా తీసి, అది ఎత్తి కొడుకు ఒంటినిండా, జల్లింది. 'నా సందమామేడి! నా బంగారు గిలకేడి!' అంటూ ఆ పవుడరు అంతా, ఆ పసిపిల్లాడి ఒళ్లంతా పామింది.

రిక్షా తుడుస్తున్న సత్యం, మధ్య మధ్యలో వరాలుని, వరాలు చేతిలో వున్న వెన్నముద్ద లాటి బాబుని చూస్తున్నాడు. కొడుకు పుట్టక ముందు, వరాలు రేగిమండలా వుండేది! మాట్లాడితే చాలు, గయ్యిన పోట్లాడేది! మాటల్లో అంతా పెళుసుదనమే! చూపుల్లో కొరకంచులు కాలుతూ వుండేవి! బిడ్డతల్లి అయిన తర్వాత ఆ స్వభావమే మారి పోయింది!

వరాలు కొడుక్కి కాటుకపెట్టి చారల చొక్కా తొడిగి, ఎత్తుకుని సత్యం దగ్గరకి వచ్చింది. "అడుగో. మీ అయ్య. ఏనాడు, ఏ పున్నెం చేసాడో! బంగారు ము[illegible]వి దొరి కాప్పు" అంటూ సత్యాన్ని చూపించింది. పది నెలలు నిండిన బాబు యిప్పుడిప్పుడే, మనుష్యుల్ని గుర్తుపట్టటం నేర్చుకుంటున్నాడు. సత్యాన్ని చూడగానే, చేతులు ఆపుతూ, బోసినవ్వులు నవ్వాడు.

"కాసంత ఎత్తుకో, అన్నం పెట్తాను నీకు" అంది. రిక్షా తుడవటం పూర్తిచేసిన సత్యం కొడుకుని ఎత్తుకోవటానికి చేతులు చాచాడు. వరాలు చురచురా, అసహ్యంగా చూసింది. 'సీ! సీ! ఎదవ సేతులు! అంతా మురికే. ఎల్లి సబ్బెట్టుకుని కడుక్కురా!' అంటూ గదమాయించింది.

"అబ్బ నా సుబ్బరం. మట్టి పిసుక్కుని బతికేవోళ్లం కావేటి" అన్నాడు సత్యం.

"అయితే మాత్రం. మట్టిలోపడి పొర్లుతా మేటి. నా బంగారు తండ్రి! మసిపోతాడు బాబూ!"

"రేపు ఆడు పెద్దయితె రిచ్చా తొక్కడా! రిచ్చా తుడవడా!"

"నీ ఎదవ బుద్దలు పోనిచ్చుకున్నావు కాదుగందా! నా బాబు రిచ్చా ఏం తొక్కడు. ఇదుగో. ఒక్కసారి నా కళ్ళెట్టుకు సూడు. ఈడు రిచ్చా తొక్కేట్టున్నాడా!"

"ఆహా! రాజ్యం ఏలేట్టున్నాడు" సత్యం వెటకారంగా అన్నాడు.

"రాజ్యమే ఏల్తాడు. నాను కట్టపడి సదివిస్తాను. నా బాబు, సూటు, బూటుతో, దర్జాగా అయిపోతాడు. ఏరా నాన్నా అంతేనా!" అంటూ వాడి పొట్టలో వేళ్ళుపెట్టి చక్కిలిగింతలు పెట్టింది. పిల్లాడు ఒక్కసారి కేరింతలు కొడుతూ నవ్వాడు.

సత్యం విసుక్కుంటూనే నీళ్లకుండ దగ్గరకి వెళ్లి సబ్బెట్టుకుని చేతులు కడుక్కు వచ్చాడు.

"కాసంత జాగ్రత్తగా ఎత్తుకో" అంటూ అందించింది.

వరాలు లోపలకి వెళ్లి సత్యానికి అన్నం పెట్టసాగింది! వరాలుని కసురుతాడేగానీ, సత్యానికి కూడా కొడుకంటే ముద్దే! "ఏరా! సూటూ,బూటూ యేసుకుంటావా! సూడరా! మీ అమ్మకి ఎంతాశో!" అంటూ ముద్దులాడాడు.

సత్యానికి అన్నంపెట్టి వరాలు పిలిచింది. సత్యం వచ్చి కూర్చున్నాడు. "ఇలాతే!" అంటూ బాబుకోసం చేతులు చాచింది!

"ఉండనీ నా దగ్గర" అన్నాడు.

"అబ్బా! నీళ్లోసుకుని అరగంట అయింది! పాలుతాగి నిద్రపోతాడు."

"అంతా టైమ్ పెకారం జరగాలేంటి."

"అట్టా పెంచితెనే, ఆళ్ళు మంచిగా పెరుగుతారు. జానకమ్మగోరు సెప్పారు. పిల్లాడు సుబ్రంగా వుండాలంటే, టేమ్‌కి నీళ్లు పోయాలిట! పాలు యివ్వాలిట! నిద్ర బుచ్చాలంట!" అంటూనే వరాలు కూర్చుని పిల్లాడిని అడ్డంగా పెట్టుకుని పాలు యివ్వ సాగింది! వాడు ఆకలిగా వున్నాడేమో, ఆదరా, బాదరా తాగుతున్నాడు.

వరాలుకి ఆ సుఖం చెప్పలేనిదిగా వుంటుంది! తన ప్రాణం అంతా వాడికిస్తున్నట్టే వుంటుంది! వరాలు కొంగు ముందుకి లాక్కుని, పిల్లాడి చుట్టూ కప్పింది. ఎవరి ముందూ-చివరకి కన్నతండ్రి ముందు అయినా సరే-పాలివ్వకూడదు! పిల్లాడికి దిష్టి తగులుతుంది!

"కొంచెం పులుసెయ్యి" అన్నాడు సత్యం.

"ఆడవుంది ఏసుకో. పిల్లాడికి పాలిస్తున్నాను. నేను లేవను" అంది.

సత్యం లేచి గిన్నె తెచ్చుకుని వేసుకున్నాడు.

"సాయంత్రం అమ్మగారి నడిగి బేగిరా" అంటూ పురమాయించింది.

"ఎందుకు?"

"పిల్లాడు, రెండు రోజులనుంచి సరిగ్గా నిద్రపోవటంలేదు. దిష్టేమోనని నాకు అనుమానం. గుడిదగ్గర సాములోరు యాబూది పెడ్తున్నారంట."

"ఆడిని ఎప్పుడూ ఎత్తుకుని దింపవు. ఎట్టా నిద్రపోతాడేంటి?"

వరాలు గయ్యిమన్నట్టు చూసింది. "ఒక్కగా నొక్కకొడుకు. ఎత్తుకోక నేలమీద

పారేసుకుంటారా. అయినా, న కొడుకు. నా యిష్టం. ఎత్తుకోవటంగాదయ్యా. నెత్తి నెట్టుకుని వూరేగుతాను. నీకెందుకు ”

“నాకేంలేదే! ఓయబ్బ. వనికే కొడుకు పుట్టాడంటు, యీదంతా నిను చూసి నవ్వుకుంటున్నారు.”

“నవ్వుకోనీ! అళ్లపళ్లే బైటపడ్తాయి! అవునయ్యా! నాకు గరవవే! ఏది. యిలాటి దోసపండులాంటి బిడ్డను యీ బస్తీలో ఏ ఆడదన్నా కన్నదా! నన్నుసూసి, కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారు! ఇదుగో, నిన్న సుక్కమ్మ వచ్చి ఏమందో తెలుసా! ఈడుట నా బాబే కాదుట! మారుపడి వచ్చాడుట-పుల్లి పాయలు తరుగుతున్నానయ్యా! ఆ కత్తి పెట్టి నెత్తి బద్దల కొడుదామన్నంత కోపం వచ్చిందనుకో! దీనికళ్ళు మండిపోనూ! అసలు దానిసూపే మంచిదికాదు. ఈడు నా కొడుకు కాదంట. నేను నల్లగావుంటే, నా బాబు లావుగా వుండకూడదా! నేను నలుపయితె, నా కొడుకు ఎరుపు వుండకూడదా!”

“ఏదో అంటుంటార్లే. అవన్నీ నువు పట్టించుకోకూడదు” అన్నాడు సత్యం.

“ఏదో అంటుంటార్లే!” వరాలు చేతులు తిప్పింది “అంతెగానీ అళ్లని నాలుగుతన్ని నోరు మూయించలేవు. సీ! నీ అంత సేతగాని మగాణ్ణి నే నెక్కడా సూడలేదు” అంది యీసడింపుగా.

సత్యానికి వరాలు అన్న ఆఖరిమాట చురుక్కున తగిలింది. భోజనంచేసి లేస్తూ అన్నాడు. “ఎంత మందిని తన్నమంటావే! పురిటి మంచంమీద నీ పక్కని బాబుని సూసినప్పటినుంచీ, అందరూ అదేమాట! అందరినీ తన్నడం మొదలెడితె, ఈపాటికి సేతులు నెప్పెక్కి, ఈ రిచ్చా లాగటం నావల్ల అయేదికాదు.”

“ఏం? నల్లటోళ్ళకి, ఎఱ్ఱటి పిల్లలు పుట్టకూడదా! మనం ఏ జనమలో ఏంపున్నెం సేసుకున్నామో! మనకి పండలాటి కొడుకు పుట్టాడు. మద్దిన ఈళ్ళకెందుకంత బాధ! ఏదో విపరీతం జరిగిపోయినట్టు అబ్బురపడిపోతున్నారు. ఈళ్ళ నదరుకొట్టి ఈడికేం అయిపోతుందోనని నాకు బెంగెట్టుకుపోతోంది” వరాలు చీదుతూ, ఏడుస్తూ అంది.

“పిచ్చిమాలోకమా! అల్లేదో అంటే నువ్వు కళ్ళంట నీళ్ళెట్టుకోవడం ఏంటే! అంటారు! లోకానికి యేదో ఒకటి అంటమే అనవాయితు! మనం పట్టించుకోకూడదు. అంతే! లే! లే! ఆడు నిద్రపోయాడేమో సూడు. నువు పోయి అన్నం తిను. నేను అమ్మగారికి సెప్పి తొందరగా వస్తానులే. నువ్వు సిద్దంగావుండు” అంటు సత్యం రిక్షా తీసుకుని వెళ్ళిపోయాడు.

భర్త వెళ్ళిపోయిన తర్వాత కూడా. వరాలు గుమ్మందగ్గర అలాగే కూర్చుండి పోయింది! పుట్టినప్పుడు కొడుకుని తెచ్చి నర్స్ చూపించగానే, తనకళ్ళని తానే నమ్మలేకపోయింది. కళ్ళు జిగేల్‌మనేట్టువున్నాడు. ఆ రోజు సత్యం పొందిన ఆనందం కూడా అంతా యింతా కాదు! నర్సులు, డాక్టర్లు కూడా ఆశ్చర్యపోయారు! కారుమబ్బులా నల్లగా వున్న వరాలు పక్కన, పూర్ణచంద్రుడిలా వెలిగిపోతున్నాడు పిల్లాడు. బుగ్గలు, కళ్ళు, ముక్కు, నోరు. అన్నీ ఎంతో అందంగా వున్నాయి!

వరాలు కొడుకుని చూసుకుని మురిసిపోయింది! కానీ, ఆ ఆనందం ఆట్టే కాలం నిలవలేదు. వరాలు యింటికి తిరిగి రాగానే. యిరుగు, పొరుగు, ఆడవాళ్ళు పిల్లాడిని చూడటానికి వచ్చి ముక్కుమీద వేలేసుకున్నారు! ‘నల్లగా కొరివిలావున్న వరాలుకి, నలుపులో పొట్టిలో భార్యకేం తీసిపోని సత్యానికి యింత అందమైన పిల్లాడు పుట్టడం యేమిటి అని విస్తుపోయారు! “ఈ పిల్లాడు వరాలు కొడుకేనంటావా! నమ్మలేకుండా వున్నాం!” అనుకున్నారు.

క్రమంగా ఆ బస్తీలో, నీళ్ళపంపు దగ్గర, ఖాళీగా కూర్చున్నప్పుడు, వరాలు కొడుకు గురించి ఒక చర్చ మొదలైంది! ఒకళ్ళిద్దరు, వరాలు ఎదురుగానే అనేసారు. వరాలు వాళ్ళని నోటికి వచ్చిన బూతులు తిట్టింది. కొడుక్కి యింత దిష్టి తీసిపోసింది!

“మనం ఈ యిల్లు ఖాళీ చేసిపోదాం. నేనిక్కడ వుండను” అంటూ గొడవచేసింది.

“ఉన్నయిల్లు వదులుకుని ఏడకిపోతావే! ఎక్కడకెళ్ళినా యింతె అవుతుంది. మనం వూరుకుంటే అదే మామూలు అయిపోతుంది!” అంటూ భార్యని సముదాయించాడు.

ఆ పిల్లాడు తన పిల్లాడు కాదని అందరూ అంటుంటే సత్యానికి కూడా చాలా బాధగ


# కలలు-వాటి ఫలితాలు

## తెలుగులో ప్రప్రథమంగా కలల్ని గురించి వెలువడిన సమగ్ర గ్రంథం

కలలు ఎందుకు వస్తాయి? ఎప్పుడు వస్తాయి? ఏ కలకు ఫలితం ఉంటుంది? ఎలాంటి కలకు ఎలాంటి ఫలితం ఉంటుంది? అన్న విషయాల్నిగూర్చి ఆంగ్ల, సంస్కృత, తమిళ గ్రంథాల్ని పరిశోధించి; సమగ్రంగాను, విపులంగాను వివరిస్తూ వెలువడిన మొట్టమొదటి గ్రంథం.

ఇందులో పిల్లలకు, పెద్దలకు, స్త్రీలకు, పురుషులకు వచ్చే వేలాది కలలకు; వివరంగా ఫలితాలు ఇవ్వబడ్డాయి. ఎలాంటి కలవచ్చినా ఇతరుల సహాయం లేకుండా తమంతట తామే ఈ పుస్తకం చదివి తమ కలల ఫలితాన్ని తెలుసుకోవచ్చు.

ఒక్కమాటలో చెప్పాలంటే — ప్రతివారు తమతమ తలగడలక్రింద సిద్ధంగా ఉంచుకోవలసిన అత్యవసర గ్రంథం!

ఆర్ట్ పేపర్‌పై అందంగా ముద్రించబడిన త్రివర్ణ ముఖచిత్రంకల జాకెట్ కవరుతో—


**వెల రూ. 10-00.** **పోస్టేజి రూ. 3-00.**

నేడే మీ కాపీకి M. O. చేయండి.

ప్రతులకు :

**SREE ARUNA BOOK HOUSE**
103, Narayana Mudali Street, MADRAS - 600 001.

వుంది! వరాలుకి తనకి తెలియకుం ఇంకెవ రితోనైనా సంబంధం లేదుకదా! నే అను మానం తలెత్తింది. కానీ సత్యం వెంటనే




చెంప లేసుకున్నాడు. వరాలుకి అట్టాటి బుద్ధులే లేవు! అది చిన్నప్పటి నుంచి తనకి తెలుసు.

సత్యానికి ఆ పిల్లాడిని చూసినకొద్దీ యిది ఏనాటి ఋణమో అనిపించసాగింది! వరాలు క్రమంగా ఇరుగు, పొరుగు వారితో మాటలు తగ్గించేసింది! ఇదివరకు ఏ యింట్లో ఏ కాస్త సందడి అయినా, వరాలు సాయం చేయటానికి పరుగెత్తేది! కుండ పుచ్చుకుని నీళ్ళపంపు దగ్గరకి వెళితె, గంటలకొద్దీ అందరితో ముచ్చటలు చెప్పేది! కొడుకు పుట్టిన తర్వాత వరాలుకి లోకంతో పని లేనట్టయింది! చీ! మాట్లాడితే ఆ అమ్మా, ఈ అమ్మా నా గుమ్మంలోకి వస్తుంది. వచ్చినప్పటి నుంచీ ఆడి ఏదనే ... ఇదంతా ఎందుకు. మాట్లాడ కుండా వుంటే పోతుంది అనుకుంది.

వరాలు కొడుకుని రాజకుమారుడిని పెంచినట్టు పెంచాలని తాపత్రయ పడిపోతుంది. నులకమంచం మీద పడుకోబెడితే, ఒ...ంతా వాతలుపడి ఎఱ్ఱగా కందిపోయింది. వరాలు అప్పటికప్పుడు సత్యాన్ని బజారుకు పంపి చిన్న పరుపు తెప్పించింది. వాడికోసం, సబ్బు, పవుడరు, చొక్కాలు-రోజూ సత్యం రిక్షా తీసుకువెళుతుంటే, ఏదో ఒక లిస్టు చెబుతూనేవుంటుంది. సత్యం సంపాదన అంతంత మాత్రం. ఏదన్నా వద్దంటే వరాలు బాధపడుతుంది. ఆ రోజంతా మూతి ముడుచుకుని కూర్చుంటుంది. అన్నం తినకుండా ఏడుస్తుంది! "నా కడుపున పుట్టబట్టిగా ఆడికి ఈదరిద్రం. హాయిగా ఏ గొప్పింట్లోనో పుడితె సుకంగా పెరిగేవాడు. ఏరా నాయనా! ఈ బీదతల్లి యింటికి ఎందుకు వచ్చావురా! పాపిష్టిదాన్ని! నీకేం ముద్దూ ముచ్చటా జరపలేను" అంటుంది.

సత్యం ఎక్కడో అక్కడ, తల తాకట్టుపెట్టి అయినాసరే,డబ్బు పుట్టించి సాయంత్రానికి, వరాలు అడిగినవన్నీ తెస్తాడు. పసివాడికి పదినెలలు నిండాయి. సత్యానికి రిక్షా మీద అప్పు అయిదొందలు కాక, మరో ఎనిమిదొందలు అప్పు పెరిగింది.

"ఇదంతా ఎప్పుడు తీరుస్తానో!" అని లోలోపల బాధ పడతాడతను.

సాయంత్రం అయింది!

వరాలు కొడుక్కి చొక్కా, వూలుటోపీ, మేజోళ్ళు తొడిగి పవుడరు వేసి, నుదుటన పెద్దబొట్టు పెట్టి ముస్తాబుచేసి సిద్ధం అయింది.

అన్నమాట ప్రకారం సత్యం రానే వచ్చాడు!

"ఏంటి? సిద్ధమేనా" అన్నాడు.

"ఓ! ఎప్పుడో రెడీ అయిపోనాం" అంది కొడుకుని చూపిస్తూ వరాలు.

కొడుకుచేత తండ్రి రాగానే నమస్తే పెట్టిస్తుంది. వెళ్ళేటప్పుడు టాటా చెప్పిస్తుంది. కొడుకు యెప్పుడు పెద్దవుతాడో, యివన్నీ

తనంతట తానే ఎప్పుడు చెబుతాడో అని వూహించుకుని మురిసిపోతూవుంటుంది.

వరాలు రిక్షా ఎక్కింది. ఆ రిక్షాలో కొడుకుని ఎత్తుకుని కూర్చుంటే, భర్త రిక్షా తొక్కుతుంటే, వరాలు పెద్దసామ్రాజ్యాన్ని ఏలే మహారాణి సింహాసనం మీద కూర్చున్నంత ఠీవిగా లోకాన్ని చూస్తోంది.

రిక్షా దేవాలయం దగ్గరకి వచ్చింది. రిక్షా ఆపి, సత్యం భార్యచేతిలో నుంచి కొడుకుని అందుకుని పదిలంగాఎత్తుకున్నాడు. 'జాగ్రత్త' అంది వరాలు.

"నాకు తెలుసులేవే" అన్నాడు మురిపెంగా పిల్లాడివైపు చూస్తూ.

స్వాములారు మండపంమీద కూర్చుని వున్నారు. ఆయనముందు చాలామంది వున్నారు. ఆయన అందరికీ విభూది యిస్తున్నారు. విభూది తీసుకున్నవాళ్ళు తోచిన డబ్బులు ఆయన పాదాలముందు పెట్టి, భక్తి శ్రద్ధలతో నమస్కరిస్తున్నారు.

'ఎంత యివ్వాలో చెబుతారా ఆయన' అంది వరాలు పక్కావిడతో.

'ఆయన చెప్పరు. అడగరు. ఎంత యిచ్చినా, తీసుకుంటారు' అంది.

"ఎంతివ్వమంటావయ్యా?" వరాలు కంఠం తగ్గించి అడిగింది.

"చాలామంది, పావలా, అర్ధా కంటే ఎక్కువ యివ్వటం లేదు. అర్ధరూపాయి అక్కడపెట్టు" అన్నాడు.

"అర్ధరూపాయి ఏం బాగుంటుంది? రూపాయి యిస్తాను. నా బాబు దిష్టి తగ్గాలే కానీ, రూపాయి లెక్కేంటి..." అంటూ రూపాయి బొడ్లోంచి తీసింది.

స్వాములారు విభూది పిల్లాడికి నుదుట పెట్టాడు. "చాలా దిష్టి వుంది జాగ్రత్త. వారం రోజులపాటు రోజూ వచ్చి విభూది తీసుకువెళ్ళు" అన్నాడు. వరాలుకి గొంతులోకి దుఃఖం తన్నుకు వచ్చింది. బాబుకి దిష్టి అంటే ఎవ్వరూ నమ్మనే నమ్మరు. ఆయన గొప్పాయన కాబట్టి యీ విషయం తెలిసింది.

"రోజూ వస్తాను సామీ!" భక్తిశ్రద్ధలతో చూసింది.

సత్యం, వరాలు యివతలికి వస్తుంటే, ఒకామెవచ్చి చేయి పట్టుకుంది. "ఇదుగో వరమ్మా, నేను గుర్తున్నానా?" అంది.

వరాలు ఒక్కక్షణం తేరిపార చూచి ఆ వెంటనే కౌగలించుకుంది.

"అయ్యో! గౌరమ్మా, నిన్ను గుర్తు లేక పోవటమేమిటి? బాగున్నావా?" అంది.

"ఆ! యీ పిల్లాడెవరు?" అంది గౌరమ్మ.

"యింకెవరు? నా కొడుకు! పురుడుపోసిన దానివి నువ్వే మర్చిపోయావేంటి?"

"అరిని! ఎంతబాగా అయాడు. దొండపండల్లే వున్నాడు" అంటూ వరాలు చేతుల్లో కొడుకుని అందుకుని ఎత్తుకుంది.

"డాక్టరమ్మ బాగుందా?" అని అడిగింది వరాలు.

"ఏం బాగులే."

"ఏం? ఏమైంది?" ఆదుర్దాగా చూసింది.

గౌరమ్మ యేదో చెప్పబోయి ఆగిపోయింది.

"డాక్టరమ్మ పాపం, చాలా మంచిది!" అంటూ మెచ్చుకుంది.

"మంచోళ్ళకే వస్తాయి కష్టాలు."

"అసలేమైంది?"

"ఎవరో ఏదో కేసుపెట్టారు. డాక్టరమ్మ చాలా గొడవలో వుంది."

"అట్టనా, రా! ఎప్పుడన్నా మా యింటికి."

"మీ యిల్లు ఎక్కడ?"

వరాలు చెప్పింది.

గౌరమ్మ మాట్లాడుతోందేకానీ, చూపులు మాత్రం వరాలు చంకలో వున్న పండంటి పిల్లాడిమీదనే వున్నాయి! ఆ ముఖంలో ఏం కళ! ఆ కళ్ళల్లో ఎంత తేజస్సు!

"సరే, వస్తానమ్మా!" వరాలు అట్టేసేపు నిల్చుండకుండా బైలుదేరింది.

గౌరమ్మ పిల్లాడిని ఎత్తుకునివెళ్ళి రిక్షాలో కూర్చున్న వరాలు వంకే, దీర్ఘంగా చూస్తోంది.

మర్నాడు—ఉదయం 10 గం॥ల వేళ, వరాలు పిల్లాడికి స్నానం చేయించి నిద్ర పుచ్చి పని చూసుకుంటోంది.

సత్యం 8 గం॥లకే పనుంది అంటూ, అన్నం అయినా తినకుండా టీనీళ్ళు తాగి రిక్షా తీసుకుని వెళ్ళిపోయాడు.

చేట చిల్లుపడింది. ఎన్నాళ్ళనుంచో దానికి పేడ రాచి ఎండలో పెట్టాలని!

వరాలు చేటపట్టుకువచ్చి, ఎండకి కూర్చుని పేడ రాస్తోంది.

"ఏం వరమ్మా! పిల్లోడు చంకలో లేడు. నిద్రోతున్నాడా?" పక్కింటి ఆదెమ్మ పలకరించింది.

"అవునవ్వా," అంది పైకి. లోలోపల యీళ్ళకెప్పుడూ నా కొడుకు వూసే కావాలి అంటూ చిరచిర లాడింది.

ఇంతల్లో వాకిట ముందు కారు ఒకటి వచ్చి ఆగింది. వరాలు ఆ కారు ఎక్కడికా అని చూస్తోంది. ఆ స్ట్రీలోనున్న పిల్లలందరూ పరుగెత్తుకువచ్చి కారు చుట్టు గుమిగూడారు. కారులోనుంచి గౌరమ్మ దిగింది.

"వరమ్మా! నిన్ను చూడటానికి డాక్టరమ్మ వచ్చింది" అంది.

"ఓ యబ్బో! నా యిల్లు బంగారంగానూ! నిజంగానా!" అంది.

"నిజంగా! అరుగో" కారులోనుంచి దిగుతున్న డాక్టరమ్మని చూపించింది.

వరాలు చప్పున పేడ పూస్తున్న చాట అక్కడ పారేసి, నీళ్ళకుండదగ్గరికెళ్ళి చేతులు కడుక్కుని వచ్చింది.

"నమస్తేమ్మా!"

"బాగున్నావా? నీ పేరేమిటి? వరాలా!"

"అవును!"

"నీ కొడుకు ఎలా వున్నాడు...."

"బాగున్నాడు! తమరి సేతి సలవ!"

"ఏడీ?"

"నిద్రోతున్నాడు."

"ఇక్కడకు తీసుకురా!"

వరాలు వెళ్ళబోయి ఆగింది. "నిద్ర లేపితే ఏడుస్తాడమ్మా! తమరే ఒక్కక్షణం లోపలకి రండి!"

డాక్టరమ్మ కాదు, దేవుడయినా సరే, ఎవరొచ్చినా తన కొడుకు నిద్రకి భంగం కలగటానికి వీల్లేదన్నట్టు అంది.

డాక్టరమ్మ వెంట, ఇంకో ఆయన ఎవరో వున్నాడు. డాక్టరమ్మ, ఆవిడవెంట గౌరమ్మ, గౌరమ్మ వెనక ఆ కళ్ళద్దాల పెద్దమనిషి లోపలకి వచ్చారు.

డాక్టరమ్మ క్షణంసేపు మంచంమీద, నిద్రలో సొమ్మసిల్లి వున్న పిల్లాడిని తేరిపార చూసింది. తర్వాత వాడిని చేత్తో చుట్టి, అమాంతం లేపి ఎత్తుకుంది! వాడు ఏడుపు లంకించుకున్నాడు.

చప్పున వచ్చి ఎత్తుకోబోయింది వరాలు. కానీ డాక్టరమ్మ యివ్వలేదు. వాడిని అటు యిటు తిప్పి యింకా, యింకా పరీక్షగా చూస్తోంది.

వరాలుకి పెద్ద కోపం వచ్చేసింది. 'ఏమిటా

మోటుతనం' అనుకుంది.

డాక్టరమ్మ పిల్లాడినికళ్ళద్దాలాయనకి చూపించింది. "ప్లీడర్‌గారూ! నో డౌట్! హిజ్ ?జ్ డైర్ బాయ్! గాడ్ సేవ్ మీ!" అంది.

వరాలుకి, చీకిరిబికిరిగా వున్న ఆ భాష అర్థంగాలేదు.

"వరాలూ! నీ మొగుడెక్కడ?" అంది.

"రిక్షా తీసుకు వెళ్ళాడండి."

"ఎప్పుడు వస్తాడు?"

"సాయంత్రానికి!"

"ఎక్కడ పనిచేస్తున్నాడు?"

"మాలక్ష్మమ్మగారని, ఆవిడకి సబ్బుల కంపెనీ వుంది."

"సేట్ దగ్గర మానేసి ఎన్నాళ్ళయింది?"

"పదినెలలు అయింది. ఈడు పుట్టడం ఏమిటి? యీ సబ్బుల కంపెనీలో చేరటం ఏమిటి ఒకేసారి అనుకోండి."

ప్లీడరుగారు ఆ సబ్బుల కంపెనీ పేరు, ఇంటి గుర్తులు వ్రాసుకున్నాడు.

డాక్టరమ్మ మాట్లాడుతుండగానే, వరాలు పిల్లాడిని తీసుకుంది. భుజానవేసుకుని సముదాయించింది.

"వస్తాను వరాలూ!" అంది డాక్టరమ్మ.

డాక్టరమ్మవాళ్ళు ఎక్కిన కారు వెళ్ళిపోయింది.

పక్కింటి ఆదెమ్మ వచ్చింది. "ఏంటీ వరాలూ పెద్దాళ్ళు వచ్చినారెందుకు?" అంది ఆరాగా.

"ఆ యమ్మ ఎవరనుకున్నావేటి? నాకు పురుడు పోసింది. బాబుని సూడాలనివచ్చింది" అంది వరాలు.

నిజానికి వరాలుకి డాక్టరమ్మ పురుడుపోయలేదు. నర్సే పోసింది.

వరాలు గూట్లో పెట్టిన పీబూది తెచ్చి కొడుకు ముఖాన పెట్టింది.

'ఏటో! మాయదారిలోకం. సుకంగావుంటే సూడలేదు' అనుకుంది.

ఆ సాయంత్రం సత్యం నర్సింగ్ హోమ్‌కి వెళ్లాడు. డాక్టరమ్మ అతన్ని కూర్చోమని కుర్చీ చూపిస్తుంటే, అతను బిడియపడ్డాడు. "పర్లేదు చెప్పండి" అన్నాడు. డాక్టరమ్మ పక్కన ఆ కళ్ళజోడాయన కూడా వున్నాడు. గౌరమ్మకూడా వుంది.

డాక్టరమ్మ సత్యానికి చెప్పసాగింది. "చూడు సత్యం. చాలా జరగరాని పొరపాటు జరిగిపోయింది! నీ భార్య యిక్కడ పురుడు పోసుకుంది కదా! అదే రోజున, జడ్జి ఆనందరావుగారు అమ్మాయికూడా ప్రసవించింది! అదే రోజున, మా వారికి హార్ట్ ఎటాక్ రావటంతో, నేను యీ రెండుకేసులూ చూడలేక నర్సులకి అప్పగించాను! ఇద్దరూ సుఖ ప్రసవమే అయారు! మా హాస్పిటల్లో పనిచేసే నర్సుకి, ఆనందరావుగారి అల్లుడికి సంబంధం వుందిట! అతను యీ నర్సుని పెళ్ళి చేసుకుంటానని దగా చేశాడుట! ఆ కోపంతో ఆ నర్సు మీ పిల్లని వాళ్ళకి వాళ్ల పిల్లాడిని మీకు మార్పిడి చేసి కసి తీర్చుకుంది. సాదారుగా, నల్లగావున్న ఆ పిల్ల, వాళ్ల యింట్లో వేలెత్తి చూపించినట్టే వుంది! ఆనందరావుగారికి అనుమానంవేసి, రక్తపరీక్షలు చేస్తే ఆ పిల్ల వాళ్ల పిల్ల కాదని తేలిపోయింది! ఈ నర్సింగ్ హోమ్‌లోనే, యేదో మార్పిడి జరిగివుండాలి! అయన ఆ నర్స్‌తోపాటు పనిచేసే ఆయాని లోబరుచుకున్నాడు. ఆయా నిజం చెప్పేసింది. ఆ నర్సేమో సౌదగ్గర లేదు! మిలట్రీలో చేరిపోయింది! ఆనందరావు నామీద దావా వేశాడు. ఆర్నెల్లనుంచీ నేను ఈ గొడవతో చచ్చిపోతున్నాను! అదే రోజున ప్రసవించిన నీ భార్య పేరు రిజిష్టర్‌లో వుంది! నీ పేరు చూసి, సేట్ దగ్గరికి వెళితే, నువ్వు వుద్యోగం మానేసావన్నారు. అసలు నీ దగ్గర ఆ పిల్లాడు వున్నాడో లేదో కూడా మాకు తెలియదు! నిన్న గౌరమ్మ మిమ్మల్ని గుడిలో చూసి వచ్చి చెబితే నాకు ప్రాణం లేచివచ్చింది! సత్యం! ఇందులో నీకు మేం చేస్తున్న అన్యాయం యేమీలేదు! వాళ్ల పిల్లాడిని వాళ్లకి యిచ్చెయ్యండి!"

సత్యం నిలువునా నీరయినట్టు చూస్తున్నాడు.

లాయరుగారు చెప్పారు: "సత్యం! డాక్టరమ్మగారు ఎంత మంచిదో నీకు తెలుసుగా! నీలాటి వాళ్లకి ఆవిడ ఎంతమందికి సాయం చేసింది! నువ్వు నీ భార్యకి 'నచ్చచెప్పి ఆ పిల్లాడిని తీసుకురా!'" అన్నారు.

సత్యం నిస్సహాయంగా చూసాడు.

"దానికా! నావల్లకాదు బాబూ! ఆ పిల్లాడిని యివ్వమంటే, సివంగిలా నా పీక నులిమేస్తుంది! ఆ పిల్లాడికంటే, దాని ప్రాణం తేలికగా యిస్తుందేమో!"

"సత్యం! నువ్వు అలా అంటే కాదు! ఈ విషయంలో మాకు సాయం చేయాలి!"

సత్యం రెండు చేతులూ జోడించి దణ్ణం పెట్టాడు.

"మీకు పుణ్యం వుంటుంది బాబూ! డాక్టరమ్మగారెంత మంచోరో నాకు తెలుసు. ఆమెకి నా చర్మం ఒలిచి ఇమ్మన్నా ఇస్తాను. కానీ, కానీ, వరాలుకి యీ బిడ్డ నీ బిడ్డ కాదే అని నేను చెప్పలేను! దాని గుండెలు పగిలిపోతాయి! మీరే సెప్పండి బాబూ! మీరే ఆలోసించుకోండి! మా బిడ్డ కాకపోతే, మా దగ్గర వుంచేమని నేను అననూ! కానీ, దానికి మీరెలా సెబుతారో సెప్పండి! ఏంసెబుతారో.


బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!

స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి

లోధ్ర

75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్‌ను వాడిన స్త్రీలు ఎందరో!

ఉచిత వైద్య సలహాకు

ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు: ______

విలాసము: ______

______ PIN ______




కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14

ఏజంట్లు: సీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికింద్రాబాద్

ఎలా తీసుకుంటారో తీసుకోండి!"

సత్యం గిరుక్కున వెనక్కు తిరిగి వెళ్లిపోయాడు.

అతను ఆ రాత్రి త్వరగా యింటికి వెళ్లలేదు. వరాలుని చూడాలంటే భయం వేసింది. రిక్షా పెట్టుకొని రైల్వే స్టేషన్‌లో కూర్చున్నాడు.

ప్యాసెంజెర్స్ వచ్చి "వస్తావా?" అంటే రానన్నాడు. ముడుచుకుని కూర్చున్నాడు.

తెలతెలవారుతుండగా యింటికి వచ్చాడు.

"రాత్రంతా రాలేదేం?" అంది వరాలు.

"గిరాకీ తగిలింది."

"నే నప్పుడే అనుకున్నాలే. ఏది. ఎంత డబ్బు వచ్చింది. యిలా తే. బాబుకి ఇంకొంచెం పెద్ద రబ్బరుబొమ్మ కొంటాను" అంది సంతోషంగా.

సత్యం వరాలునే చూస్తున్నాడు.

"ఏంటట్టా సూస్తావు? ఏది డబ్బు?"

"లేదు. ఎవడో కొట్టేసాడు."

ఆశగా చాచివున్న వరాలు చెయ్యి క్రిందికి వాలిపోయింది.

"అందుకా ముకం అట్టా వుంది. ఛత్. నీకసలు జాగర్తేలేదు. రాత్రంతా గొడ్డులా కష్టపడినావు. కానీ లాబం ఏంటి?" అంటూ విసుక్కుంది. బాబుకి బొమ్మ కొనాలని ఎన్నాళ్లనుంచో. ఛీ. యెదవబతుకు. ఏదీ జరగదు, అంటూ తనని తానే తిట్టుకుంది.

8 గం. అవుతుండగా, డాక్టరమ్మగారి కారు వచ్చింది. గౌరమ్మ వచ్చింది. 'బాబుని ఫోటోతీసి దేనికో పంపిస్తారుట. నిన్ను ఎత్తుకు రమ్మన్నారు' అని చెప్పింది. ఈ మాట వినగానే వరాలు సంబర పడిపోయింది. నెత్తికి నూనె రాచి, సన్నగా దువ్వుకుని ముడేసుకుంది. అదెమ్మ కాతనించి అడిగి గళ్ళున్నచీర తెచ్చి కట్టుకుంది. మందార పువ్వు పెట్టుకుంది. కొత్తక్కి మెళ్లో పూసల దండలు వేసింది. పూలుటోపీ పెట్టింది. మేజోళ్లు తొడిగింది.

సత్యం, వరాలు కారులో ఎక్కారు.

'నా బాబు ఎంత అదృష్టవంతుడో నన్ను కారు ఎక్కించాడు.' వాడి బుగ్గలు పుణికింది.

డాక్టరమ్మ ఎదురొచ్చింది. వరాలుని లోపలికి తీసుకువెళ్లింది.

బాబుని పరీక్ష చేసింది. ఇంకెవరో డాక్టరున్నారు.

బాబు రక్తం తీసారు. తన రక్తం తీసారు.

'ఫొటో తీస్తానని యీ పరీక్ష లేమిటి?' అనుకుంది.

డాక్టరమ్మ వరాలుకి జరిగిన సంగతి చెప్పేసింది. వరాలు కళ్లు ఆల్చిప్పలయినాయి.
"ఏంటి. వీడు నా బాబుకాదా!" డాక్టరమ్మని దిష్ట పిల్లల్ని ఎత్తుకెళ్లే మంత్రగత్తెని చూసినట్టు చూసింది.

వాడిని గుండెలకి అదుముకుంది.

తర్వాత డాక్టరమ్మ ఏం చెబుతోందీ వరాలు బుఱ్ఱకి ఎక్కలేదు. అక్కడనుంచి ఎట్టా పారిపోవటమా అని చూడసాగింది. ఎవరెవరో వచ్చారు. పోలీసులు వచ్చారు. పెద్ద మనుష్యులు వచ్చారు. ఒక్కొక్కరే రావటం, పిల్లాడిని చూడటం. వరాలుపై ప్రాణాలు పైకే పోతున్నాయి.

డాక్టరమ్మ వాళ్లతో మాట్లాడుతోంది. 'అమ్మా మూత్రానికి వెళ్తానమ్మా' వేలు చూపించింది. 'వరండాలో ఆ చివర బాత్ రూమ్ వుంది వెళ్లిరా' అంది డాక్టరమ్మ.

Kamal Process
BLOCK MAKERS
ఫోన్ : 446260
బ్లాకుల తయారీలో విశిష్టతకు చిహ్నం
లైను బ్లాకులూ, ఫోటో బ్లాకులూ, ఒకటికి మించిన రంగుల ప్రింటింగ్
కవనరమైన కట్ కలర్, మల్టీకలర్ బ్లాకులూ
నాణ్యతకు మారుపేరుగా సకాలానికే అందిస్తుంది
కమల్ ప్రాసెస్
బ్లాక్ మేకర్స్
54, ఉస్మాన్ రోడ్, టి. నగర్,
మద్రాసు - 17.
త్వరలో : కమల్ ప్రాసెస్ ఆధ్వర్యాన
రమ్యా గ్రాఫిక్స్, ఆఫ్‌సెట్ యూనిట్ ప్రారంభం!

వరాలు బాబు నెత్తుకుని బైటకి వచ్చింది. వరండాలో ఎవ్వరూలేరు. వరాలు గబగబా మెట్లు దిగేసింది. అక్కడ చెట్టుక్రింద సత్యం రిక్షాలో కూర్చుని కునుకు తీస్తున్నాడు.

'ఇదుగో, తొందరగ పద అళ్లు వస్తారు.' అని అతన్ని లేపి గబగబా ఎక్కింది

'డాక్టరమ్మ ఎల్లమందా!' అన్నాడు.

'నువ్వు నోరు మూసుకుని బేగిపద' అంటూ కసిరింది.

సత్యం రిక్షా రంయ్‌న పోనిచ్చాడు.

కొద్దిదూరం పోయిన తర్వాత రిక్షా ఆపమంది.

'ఏటే' అన్నాడు. వరాలు బావురుమంది. "ఏటా. అళ్లు దొంగలు. మన బాబుని కాజేయటానికి ఎత్తేసారు. ఏంటేంటో కత సెప్పేస్తున్నారు."

"అదికాదే."

"నువ్వు మాట్లాడకు. నీకేం తెలియదు. ఇంటికెల్దాం పద."

సత్యం రిక్షాని యింటికి తీసుకొచ్చాడు.

వరాలు గబగబా యింట్లోకివచ్చి [illegible]రెవిప్పి పక్కింటి వాళ్లకిచ్చేసి, వున్న రెండు బట్టలూ, సంచిలో కుక్కుకుంది.

"మనం యిక్కడుండద్దు. వూరెళదాం. పద" అంది.

'ఏ వూరు!'

'ఏదో ఒక వూరు. ఇక్కడుంటే అళ్లు వచ్చి బాబు నెత్తుకుపోతారు."

వరాలు ఆడపులిలా వుంది! సత్యం కిమ్మనకుండా బైలుదేరాడు.

"ఇద్దరూ బైలుదేరి బైటకి వచ్చేటప్పటికి, యింటిముందు వచ్చి కారు ఆగింది. అందులోనుంచి డాక్టరమ్మ పోలీసులు దిగారు.

"చూసారా! నేను అనుకున్నదే అయింది! పిల్లాడిని తీసుకుని పారిపోతున్నారు" అంది.

పోలీసు అధికారి దగ్గరకి వచ్చాడు. "ఈ కుర్రాడు యీ క్షణంనుంచీ మా అధీనంలో వుంటాడు. ఈ బిడ్డ మీ బిడ్డకాదు" అన్నాడు.

వరాలు అతని చేతిమీద ఫెడేలునకొట్టింది.

"నా బిడ్డ కాదని ఎవరంటారు! ఈడు నా కొడుకే!"

సత్యం వరాలు దగ్గరకి వచ్చాడు. "మన బిడ్డయితే మనదగ్గరకే వస్తాడే! పెద్దోళ్ళు మనకెందుకు అన్యాయం సేస్తారు" అన్నాడు.

పోలీసులు కూడా వచ్చారంటే, ఇదేదో పెద్ద వ్యవహారమే అనిపించింది!

పోలీసు అధికారి వరాలు తనని కొట్టిందని ఆగ్రహ పడలేదు. అవమానం జరిగిందని ఆవేశపడలేదు. ఎంతో అనునయంగా చెప్పాడు. "చూడమ్మా! ఈ బిడ్డ నీ దంటున్నావు. వాళ్లు మా బిడ్డ అంటున్నారు. ఇదేదో కోర్టులో తేలాల్సిన విషయం! నీకు మేం అన్యాయం చేయటానికి రాలేదు. నీ బిడ్డ ఎక్కడకీ వెళ్లడు. మా దగ్గర వుంటాడు. కావాలంటే, నువ్వు రోజూ వచ్చి చూసుకోవచ్చు. సరేనా!"

'వరాలూ! నీ బాధ నాకు తెలుసమ్మా! నిన్నిలా కష్టపెట్టడం నాకే సిగ్గుచేటుగా వుంది! ఈ కేసు తేలేవరకూ బిడ్డని పోలీసుల అధీనంలో వుండనీ!" అంది డాక్టరమ్మ.

చుట్టుప్రక్కల యిళ్ళవాళ్ళందరూ వచ్చారు! విషయం అందరికీ తెలిసింది. బస్తీపెద్ద వచ్చాడు. పోలీసులు, డాక్టరమ్మ అతనిచేత చెప్పించి పిల్లాడిని తీసుకువెళ్లారు. ఆడవాళ్లు గుసగుసలాడసాగారు. అందరూ తలోరకంగా మాట్లాడుకోసాగారు.


మీ అభిరుచికి తగినవిధంగా మీ యింటి వంటకాలను గుర్తుకు తెచ్చే—


సంజూస్ ఊరగాయలు!

గుర్తుందా! అమ్మవ్వ వడ్డించే అద్భుతమైన వంటకాలు—ఆవకాయ, గోంగూర ఊరగాయ...ఇవిగో!—యిన్నాళ్లకు మళ్లీ రుచిగా, శుచిగా ఆప్యాయంగా అమ్మ—అమ్మమ్మ వడ్డించిన ఊరగాయలను గుర్తుకు తెచ్చే ఊరగాయలు—ఒకటికాదు.... రెండుకాదు రకరకాలు—పలురకాలు.

1. అల్లం ఊరగాయ
2. కొత్తిమెర ఊరగాయ
3. గోంగూర ఊరగాయ
4. చింతకాయ [పండినది] ఊరగాయ
5. వెల్లుల్లి ఊరగాయ
6. పచ్చిమిరప ఊరగాయ

మరియు మామిడికాయతో ఆవకాయ, మాగాయ, మొదలైన 5 రకాల ఊరగాయలు!

బహురసప్రియులైన ఆంధ్రులకు దీపావళి శుభాకాంక్షలతో....




సంజూస్ స్పైస్ ఫూడ్స్ [యిండియా]

పోస్టు బాక్సు: 1697 సికింద్రాబాద్.

వరాలుకి వాళ్ళ నవ్వులు, హేళనలంటే, 'కొడుకు దూరం అయాడే' అని బాధ ఎక్కువైంది. ఆ బాధలో ఇంకేమీ తెలియడంలేదు. అందరి దిష్టి బాగా కొట్టి తనకి ఈ ఆపద' వచ్చిందని వరాలు నమ్మకం. ఆ క్షణం నుంచీ వరాలు పిచ్చిపట్టిన దానిలా అయిపోయింది! సాయంత్రం గుడికి వెళ్ళి మంత్రించిన విభూదితెచ్చింది. స్వామి లారు, 'నీ బిడ్డ నీకు దక్కుతుంది' అని చెప్పిం తర్వాత ధైర్యం వచ్చింది.

కోర్టులో కేసుట!

వరాలు, భర్తని తీసుకుని యజమానురాలైన మాలక్ష్మమ్మ దగ్గరకి వెళ్ళింది. ఆవిడ ప్లీడరుపేరు చెప్పి వెళ్ళమంది. వరాలు వెళ్ళింది. వరాలు పదమన్న చోటికి సత్యం, ఆమె వెంట దూడలా కిమ్మనకుండా వెళ్తున్నాడు.

ప్లీడరుగారు జరిగినదంతా విన్నారు. 'ఓస్! ఇదెంత పని! మీ బిడ్డని మీకు యిప్పించే బాధ్యత నాది. కానీ ఐదువందలు అవుతుంది' అన్నాడు.


వరాలు సత్యాన్ని డబ్బు తెమ్మంది. 'ఇప్పటికే తడిసి మోపెడువున్నాయి. ఎవరిస్తారే' అన్నాడు.

వరాలు ఆదెమ్మని తీసుకుని వెళ్లి మంగళసూత్రాల గొలుసు అమ్మేసి వచ్చింది.

''ఇదిగో డబ్బు. ప్లీడరుగారికి యిచ్చిరా''


ఫోన్ : **53737**

# ఉబ్బస వ్యాధికి ఉత్తమ చికిత్స



## గౌతమి ప్రజా వైద్యశాల

**డాక్టరు సుంకు బలరాం, L. A. M. & S.**

ఫిజిషియన్ అండ్ సర్జన్ క్లాస్ 'ఏ' మెడికల్ ప్రాక్టిషనర్

హెచ్. నం. 4-2-1069, సుంకు భవనం

జయసూర్య మార్గ్, రామ్‌కోటి,

**హైదరాబాదు - 500 001**

## ప్రతి నెల డాక్టర్‌గారి క్యాంపుల వివరములు

### సరికొత్త క్యాంపులు

| | | | |
|---|---|---|---|
| ప్రతినెల 2 వ తేదీ | ఏలూరు | కేసర్లపల్లి ఆంజనేయ ధర్మశాల (బస్‌స్టాండుదగ్గర) | మ. 1గం. నుండి 2 గం. |
| ప్రతినెల 14 వ తేదీ | తిరుపతి | హోటల్ విక్రమ్ (ఆర్.టి.సి. బస్టాండుదగ్గర) | ఉ. 8 గం. నుండి 12 గం. |
| 1 వ తేదీ | గుంటూరు | కన్యకాపరమేశ్వరి దేవస్థానం (లాలాపేట) | ఉ. 9 గం. నుండి 2 గం. |
| 1 వ తేదీ | విజయవాడ | బృందావన్ లాడ్జి. (కాంగ్రెస్ ఆఫీసురోడ్డు) | సా. 6 గం. నుండి 9 గం. |
| 2 వ తేదీ | గుడివాడ | మంజులాడ్జి, (బస్టాండువద్ద) | ఉ. 8 గం. నుండి 11 గం. |
| 2 వ తేదీ | ఏలూరు | కేసరపల్లి ఆంజనేయ ధర్మశాల(బస్టాండు దగ్గర) | మ. 1 గం. నుండ 2 గం. |
| 2 వ తేదీ | రాజమండ్రి | హోటల్ అప్సర (గోదావరి స్టేషన్‌దగ్గర) | సా. 6 గం. నుండి 9 గం. |
| 3 వ తేదీ | విశాఖపట్నం | హోటల్ మనోరమ (జ్యోతిథియేటర్ దగ్గర) | ఉ. 10గం. నుండి మ. 2గం. |
| 4 వ తేదీ | ఖమ్మం | మయూర లాడ్జి | ఉ. 8 గం. నుండి 11 గం. |
| 10 వ తేదీమరియు 25 వ తేదీ | ఒంగోలు, నర్సారావుపేట చిలకలూరిపేట | గౌతమీ క్లినిక్ (జిల్లాపరిషత్ దగ్గర) | ఉ. 8 గం. నుండి 11 గం. |
| | | శ్రీనివాసాలాడ్జి | సా. 4 గం. నుండి 6 గం. |
| | | శ్రీ గంగాభవన్ లాడ్జి | రా. 7-30 నుండి 9 గం. |
| 14 వ తేదీ | అనంతపురం | బృందావన్‌లాడ్జి (శ్రీ రఘువీర టాకీస్‌వద్ద) | ఉ. 8 గం. నుండి 2 గం. |
| 15 వ తేదీ | తిరుపతి | హోటల్ విక్రమ్ | ఉ. 8 గం, నుండి 12 గం. |
| 15 వ తేదీ | పలమనేరు | ఆర్. బి. ట్రావెలర్స్ బంగ్లా | 12 నుండి 5 గం. వరకు |

ఎన్. బి: పై క్యాంపులన్నిటికి డాక్టరుగారు తప్పక హాజరు కాగలరు.

అంది.

"ఉన్నదే అదొక్కటి. అదీ కూడా అమ్మేసావా?" అన్నాడు.

"బంగారంలాంటి నా బాబు నాకు రావాలే కానీ, ఈ బంగారం నాకెందుకయ్యా! ఉన్నా ఒకటే, లేకపోయినా ఒకటే" అంది.

కోర్టులో కేసు నడుస్తోంది! ఏమిటో రక్తాలుట! పరీక్షలుట! వరాలు బాగా చిక్కిపోయింది.

ఆ రోజు తీర్పు చెప్పేసారు. ఆ కుఱ్ఱాడు ఆనందరావుగారి అమ్మాయి కొడుకే! సందేహంలేదు! రక్తపు పరీక్షల్లో తేల్లమైంది కాబట్టి దానికి తిరుగులేదు! బిడ్డని వాళ్ళకి అప్ప జెప్పేసారు. వరాలు బిడ్డని వరాలు కిచ్చేరు. వరాలు ఆ పిల్లని తాకను కూడా తాకలేదు.

సత్యమే ఎత్తుకున్నాడు. పిల్ల నల్లగా వుంది. పీలగావుంది! మెల్లకన్ను వుంది!

వరాలు యింట్లో కూర్చునివుంది

ఆ ముఖంలో బిడ్డని తగలబెట్టి శ్మశానం నుంచి తిరిగి వచ్చిన శోకం, వైరాగ్యం వుంది!

"నా బిడ్డ కానప్పుడు, అదు నా దగ్గర ఎందుకు పెరగాలి! నా పాలు ఎందుకు తాగాలి!" అంటూ ఏడ్చింది.

"అది ఏదో ఋణం! ఇకదాన్ని గురించి మర్చిపో!" అన్నాడు.

వరాలు భద్రకాళిలా కళ్ళెర్రచేసి చూసింది. 'సీ! నీ అంత సేతగాని మొగాణ్ణి నేనెక్కడా సూడలేదు! బిడ్డని ఆళ్ల తీసుకుపోతుంటే దిబ్బంలా సూస్తు పూరుకున్నావు. మన బిడ్డని మనకిచ్చినప్పుడు, మళ్లీ తీసుకునే అక్కఅల్లకెట్లావుంటుంది! ఆ డాక్టరమ్మ మీద మనం ఎందుకు కేసు పెట్టకూడదూ అంట?'

"పెట్టి పయోజనం ఏంటే?"

"ఏంటా! నీకేటి తెలుస్తుంది! ఎవడయినా మనల్ని కొడితే, మళ్లీ గూబగుయ్ మనేట్టు కొడతాం. ఎందుకని? ఏం పయోజనంట! దెబ్బ తిన్నాం అని పూరుకోమే."

"వరాలూ! పోనీలేవే! మనకి మళ్లీ పిల్లలు పుట్టరా?"

"ధూత్! మళ్లీ పిల్లలుట! మగాడ సెప్పొచ్చాడు! బిడ్డను కనటం అంటే, రిబ్బను గంట గణ గణ లాడించటం అనుకున్నావా ఎంత బాధ! ఆ నొప్పులు పడితే నీకు తెలుస్తుంది!" అది మీదతీపి నీకేం తెలుసు."

వరాలుకి అంటుండగానే, పిల్లాడు గుర్తుకు వచ్చాడు. పాలతో జాకెట్టు తడిసిపోయింది.

వరాలు అది చెప్పలేక యింకా ఏడవ సాగింది.

మంచంలో పిల్ల కీచుమంటూ ఏడవ సాగింది. సత్యం వెళ్లి ఎత్తుకుని వచ్చాడు.

"పిల్లకి పాలియ్యవే!" బ్రతిమలాడాడు.

"ధూత్! దానిమొహం నాకు చూపించకు అది నా బిడ్డ కానేకాదు."

సత్యం తీసికెళ్లి మంచం మీద పడుకోబెట్టాడు. పాలు కలిపి సీసాతో తీసుకువెళ్లి తాగించసాగాడు.

వరాలు రోషంగా అంది "ఆళ్ల మనల్ని మోసంచేసారు. కట్టుకథ చెప్పి నా కొడుకుని లాక్కున్నారు. డబ్బున్నవాళ్లు కదూ! ఏది చేసినా చెల్లుతుంది. నేను డబ్బు లేనిదాన్నిగా! నేనేం చెయ్యలేను! పోలీసులు, కోర్టులు, డాక్టర్లు, అందరూ డబ్బున్నవాళ్ళ పక్షమే!" వరాలు హఠాత్తుగా గోడకేసి తల కొట్టుకో సాగింది!

"నా కొడుకుని నాకు తెచ్చియ్యి. యీ చీకిరిపిల్ల నాకు వద్దు. నాకు వద్దు."

"వరాలూ" సత్యం వచ్చి పట్టుకున్నాడు.

వరాలు మంచాన పడింది. హాస్పిటల్లో చేర్పించారు.

"నా బాబు! నా బాబు!" అని ఒకటే కలవరింత.

సత్యం వెళ్ళి ఆనందరావును కలిసాడు. "అది పిచ్చిది అయిపోతోంది బాబూ! ఒక్కసారి బాబుని తీసుకువచ్చి చూపించండి" అన్నాడు.

"ఒకసారి చూపిస్తే, యింకొకసారి చూపించమంటుంది. ఇప్పుడు కాస్త బాధపడ్డా అలవాటు అయిపోతుంది" అన్నారాయన.

సత్యం ఉసూరుమంటూ తిరిగి వచ్చాడు.

మాలక్ష్మిగారు "వరాలుకి ఎలావుందిరా" అని అడిగింది.

"అది బతకదు అమ్మగారు. ఆ మాయదారి పిల్లలు పుట్టకున్నా బాగుండేది" అన్నాడు.

మహాలక్ష్మి వరాలుని చూడటానికి వచ్చింది. ఆవాకారంలో వున్న వరాలుని చూసేసరికి, ఆవిడ కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

"ఇదుగో వరాలూ! నువ్విలా దిగులుపడి చావు తెచ్చుకుంటే ఏం సుఖం చెప్పు! అక్కడ పెరుగుతున్నంత మాత్రాన ఆడు నీ కొడుకు కాలేకపోతాడా?"

"వాళ్లు మమ్మల్ని మోసం చేసారమ్మగారూ!"

"వాళ్ళు చేసిన మోసంకాదే! దేవుడు ఆడిన నాటకం! అక్కడ దొరబాబులా పెరుగుతాడు, చక్కగా చదువుకుంటాడు, ఏ కలెక్టరో అవుతాడు! పెద్దయిం తర్వాత, ఈ రహస్యం ఎలాగో తెలుస్తుంది! నిన్ను వెతుక్కుంటూ వస్తాడు! అప్పుడు నీ కెంత ఆనందంగా వుంటుందో ఆలోచించు!"

ఈ మాటలు వరాలు మనసుమీద అమృతం జల్లులా పనిచేసినాయి.

"నిజమా అమ్మగారూ! ఆడు మళ్ళీ నా దగ్గరకి వస్తాడంటారా!"

"రాక ఎక్కడికెళ్తాడే! కన్నపేగు తీపి అదే లాక్కువస్తుంది!"

వరాలు కళ్ళలోకి ప్రాణం తిరిగివచ్చింది.

"నువ్వు బ్రతకాలి! ఆ రోజు చూడాలి. అంతేగాని, యిదేమిటి! యిదుగో, ఈ కాఫీ తాగు" అంటూ అందించింది మహాలక్ష్మమ్మ.

వరాలు వద్దనలేదు. కాఫీగ్లాసు తీసుకుంది!

"బాబు నా దగ్గరికి వస్తాడు కదూ!"

"వస్తాడు, వస్తాడు! తప్పకుండా వస్తాడు....."

"మీరు వందేళ్ళు నల్లగా బతకండి అమ్మగారూ." అని "అబ్బా! ఆ రోజు ఎప్పుడు వస్తుందో!" అంటూ గొణుక్కుంది.

"రోజు లెంతసేపు గడుస్తాయే! ఇట్టె తిరిగిరావూ!"

వరాలు అవునన్నట్టు తలూపింది!

సత్యం పెద్ద భారం దిగినవాడిలా, తేలిక మనసుతో చూసాడు. అతని కళ్లల్లో అమ్మగారిపట్ల కృతజ్ఞత తొణికిసలాడింది!

"ఇట్టా ధైర్యం సెప్పేవాళ్లు పక్కనుంటే ఎంత పెద్ద పెద్ద కట్టాలయినా, అవలీలగా దాటిపోవచ్చు' అనుకున్నాడు.

రాబోయే సంవత్సరాలే వరాలుని రాజీ పడేలా చేస్తాయనే నమ్మకం అతనికి గాఢంగా కలిగింది.

